# కళాశాల విద్యార్థుల హంగామా







**దేశవిదేశాల సంస్కృతి నృత్యంలో విద్యార్థుల ప్రదర్శం, మయూరి నృత్య వేడుకల్లో బాలికలు**

**బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే:** దేశ, విదేశీ సంస్కృతిలో భాగమైన పలు నృత్యాలను ఒకే వేదికపై ప్రదర్శించిన విద్యార్థులు సభికులను కట్టిపడేశారు. బుధవారం సెయింట్ క్లారెట్ కళాశాలలో రెసిప్రో-2017 నృత్య, ఫ్యాషన్‌షో వేడుకల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలిచ్చారు. దీంతో పాటు నిర్వహించిన వివిధ సందేశాలతో కూడిన కార్యక్రమం ప్రత్యేకత సంతరించుకొంది. దక్షిణభారత్‌లో ప్రఖ్యాతి గాంచిన భరతనాట్యం, యక్షగాన, పురాణ ప్రసంగాలతో పాటు దేశ విదేశీయుల సంస్కృతి సభికులను రంజింపచేసింది. పేరు గాంచిన సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ వందేమాతరం పాటకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం ప్రత్యేక ఆకర్షణ. వేడుకల్లో ఆతిథ్య కళాశాల ప్రిన్సిపల్ డా.సాబూజార్జి, ఉప ప్రిన్సిపల్ వినీత్‌జార్జి, రెవరెండ్ బి.మాథ్యూ, జోసెఫ్, సినీ నటి భాగ్యశ్రీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నిర్వాహకులు కాలేయ శస్త్రచికిత్స కోసం ఎల్‌కేజీ విద్యార్థికి రూ.2లక్షలు, బెళగావి స్నేహజ్యోతి అంధ విద్యార్థుల సహాయార్థం రూ.లక్ష విరాళం అందించి మానవీయత చాటుకొన్నారు.